https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 12 | సంచిక - 214 | తెలంగాణ | శనివారం | తేదీ: 28.12.2024 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 8 | వెల రూ.3

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు
# బీఆర్ఎస్ నేతలు

- కేటీఆర్ ఆధ్వర్యంలోని ఎంపీలు, నాయకుల బృందం
- ఘనంగా వీడ్కోలు పలకనున్న లీడర్లు



# రాష్ట్రపతి, ప్రధాని నివాళి





- దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్
- కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి
- సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది
- కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు: మోదీ
- ఆయన సేవాభావం స్మరించుకోదగినది 2లో..

సిద్దిపేట టైమ్స్, న్యూఢిల్లీ

భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము , ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు.



## మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. బెళగావి నుంచి నేరుగా ఢిల్లీ వెళ్లిన సీఎం... అక్కడి నుంచి మన్మోహన్ నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పలువురు ఎంపీలు, కాంగ్రెస్ నేతలు ఉన్నారు.

# కేటీఆర్‌కు భారీ ఊరట

- మంగళవారం దాకా అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టు కీలక ఆదేశాలు జారీ
- ఫార్ములా ఈరేసు కేసులో కీలక పరిణామం
- ఏ1గా ఉన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్
- హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు
- మధ్యంతర ఉత్తర్వులను కూడా పొడిగింపు
- తదుపరి విచారణ ఈనెల 31కి వాయిదా






సిద్దిపేట టైమ్స్, హైదరాబాద్

తెలంగాణలో సంచలనంగా మారిన ఫార్ములా ఈ- రేసు కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ1గా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ మీద నేడు (డిసెంబర్ 27న) హైకోర్టులో విచారణ జరిగింది. కాగా.. ఈ కేసులో కౌంటర్ దాఖలుకు రేవంత్ రెడ్డి సర్కారు సమయం కోరింది. దీంతో.. కేసు విచారణను మంగళవారానికి (డిసెంబర్ 31కి) వాయిదా వేసింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దన్న మధ్యంతర ఉత్తర్వులను కూడా మంగళవారం వరకు పొడిగించింది. మంగళవారం వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దని పోలీసులకు హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. కేటీఆర్‌కు భారీ ఊరట లభించినట్టయింది. 2లో..

# 2025 సెలవుల జాబితా విడుదల

## 27 సాధారణ సెలవులు.. 23 ఆప్షనల్ హాలిడేస్

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట బ్యూరో

వచ్చే సంవత్సరం 2025కు సాధారణ, ఆప్షనల్ సెలవులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేసింది. వచ్చే ఏడాదిలో మొత్తం 27 సాధారణ సెలవులు ఉంటాయని పేర్కొంది. ఇక 23 ఐచ్ఛిక సెలవులు ఉన్నట్లు ఉత్తర్వుల్లో తెలిపింది. 2లో..

## మౌనమునికి నివాళులు!





## ఒసాము సుజుకీ మరణంపై కేటీఆర్ దిగ్భ్రాంతి

2లో..




## బయట పద్ధతిగా ఉండు
# ఇంట్లో ఎంతైనా ఎగురు

- నీ వల్ల ఇండస్ట్రీ తలదించుకోవాల్సి వచ్చింది
- బన్నీపై నిర్మాతల ఫైర్
- ఒక్కడి వల్ల ఇండస్ట్రీ మొత్తం దెబ్బతిన్నది
- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్



సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట బ్యూరో

అల్లు అర్జున్ వివాదం తెలుగు సినిమా ఇండస్ట్రీ పెద్దలనూ అసంతృప్తి గురి చేసినట్లు తాజాగా నిర్మాతలు సురేష్ బాబు, తమ్మారెడ్డి భరద్వాజ చేసిన కామెంట్స్ ను బట్టి స్పష్టమవుతోంది. ఆ వివాదం వల్లే సినిమా ఇండస్ట్రీ మొత్తం తలదించుకోవాల్సి వచ్చిందని వాళ్లు అనడం గమనార్హం.

మిగితాది 2లో...

## బీసీ రిజర్వేషన్లపై జనవరి 3న
# ఇందిరా పార్క్ వద్ద భారీ సభ

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- 42 శాతం బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వాలి
- ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి
- జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా

2లో..





# కేటీఆర్‌కు భారీ ఊరట

ఈ నేపథ్యంలోనే.. ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. కేటీఆర్ నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ పిటిషన్ వేసింది. ఏసీబీ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను ఈనెల 31కి వాయిదా వేసింది హైకోర్టు. ఫార్ములా ఈరేసు వ్యవహారంలో తనపై నమోదైన ఏసీబీ కేసును కొట్టేయాలని కోరుతూ ఈ నెల 21వ తేదీన కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్ మీద విచారించిన న్యాయస్థానం.. ఈ నెల 30వ తేదీ వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దంటూ ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో ఈ కేసులో విచారణను కొనసాగించవచ్చని హైకోర్టు పేర్కొంటూనే.. కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ, పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్‌లకు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే దానకిషోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు నమోదు చేశారు. అయితే.. ఈ కేసులో ఏ1గా కేటీఆర్, ఏ2 అర్వింద్ కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డిని ఏసీబీ అధికారులు పేర్కొనగా.. ఇప్పటివరకు ఎలాంటి నోటీసులు జారీ చేయకపోవటం గమనార్హం. కాగా.. నోటీసులు జారీ చేసేందుకు కావాల్సిన పూర్తి స్థాయి సమాచారంతో అధికారులు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. కాగా.. ఎప్పుడు నోటీసులు ఇస్తారన్నది ఇప్పుడు సర్వత్రా చర్చనీయాశంగా మారింది.

# బీసీ రిజర్వేషన్లపై జనవరి 3న ఇందిరా పార్క్ వద్ద భారీ సభ



**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట బ్యూరో**

42 శాతం బీసీ రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వచ్చే ఏడాది జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బీసీ సంఘాలతో కలిసి ఇందిరా పార్క్ వద్ద భారీ సభ నిర్వహిస్తాం అని కవిత పేర్కొన్నారు. 40 బీసీ సంఘాలతో సమావేశం అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రధాన డిమాండ్‌గా ఉన్న బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా ఎన్నికలు జరపడానికి వీలు లేదు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో పేర్కొంది. బీసీల జనాభా ఎంతో తెలియంది హామీ ఎలా ఇచ్చారు..? జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదు. ఆ 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. రిజర్వేషన్లు పెంచకుంటే ఎన్నికలు జరగనివ్వం. మండల కేంద్రాల్లో, జిల్లాల్లో నిరసన ప్రదర్శన చేస్తాం అని కవిత పేర్కొన్నారు.

42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చాకా, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలి. అంత వరకు స్థానిక సంస్థల ఎన్నికల గురించి ప్రభుత్వం ఆలోచన చేయకూడదు. జనాభా లెక్కల్లో కులగణన చేపట్టాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఏటా రూ. 20 వేల కోట్లు బీసీలకు బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పింది అని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు.

# ఒసాము సుజుకీ మరణంపై కేటీఆర్ దిగ్భ్రాంతి



ప్రముఖ వ్యాపారవేత్త, దిగ్గజ వాహన తయారీ సంస్థ సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒసాము సుజుకి మరణంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఒసాము మరణవార్త తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. కొన్నేండ్ల క్రితం హమమత్సులో ఒసాము సుజుకీని కలుసుకునే, ఆయనతో ముచ్చటించే అదృష్టం దక్కిందని చెప్పారు. ఒసాము చెప్పిన మాటలు, ఆయన వినమ్రత ఎప్పటికీ తన మనసులో గుర్తుండిపోతాయని తెలిపారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఒసాము సుజుకి తుది శ్వాస విడిచినట్లు సుజుకి మోటార్ కార్పొరేషన్ కంపెనీ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. లింఫోమా బ్లడ్ క్యాన్సర్‌తో మరణించినట్లు తెలిపింది. 1930 జనవరి 30న జపాన్‌లోని గెరోలో ఒసాము జన్మించారు. 1958లో షోహో సుజుకీని ఆయన వివాహం చేసుకున్నారు. సుజుకీ కుటుంబానికి వారసులు లేకపోవడంతో వివాహం అనంతరం ఆ కంపెనీ పగ్గాలు చేపట్టారు. ఆ కంపెనీకి చెందిన బైక్‌లు, కార్లను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు. దాదాపు 40 సంవత్సరాలకు పైగా సుజుకి మోటార్ కార్ప్‌కు నాయకత్వం వహించారు. 2021 సంవత్సరంలో ఆయన పదవీ విరమణ ప్రకటించారు. డిసెంబర్ 25న ఆయన క్యాన్సర్‌తో మరణించినట్లు కంపెనీ ఇవాళ ప్రకటించింది.








# రాష్ట్రపతి, ప్రధాని నివాళి

దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా'' అని మోదీ తెలిపారు.

92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో నిన్న రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకు



ముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు.

మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది.

ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం (డిసెంబరు 28) రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.





# బయట పద్ధతిగా ఉండు ఇంట్లో ఎంతైనా ఎగురు

(మొదటిపేజీ తరువాయి)

వాళ్లు కామెంట్స్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ వివాదంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అల్లు అర్జున్ దే తప్పు అన్నట్లుగా వాళ్లు మాట్లాడారు.

**ఇంట్లో ఎగురు.. బయట కాదు: సురేష్ బాబు**

అల్లు అర్జున్ సంధ్య థియేటర్ వివాదం, సినీ పెద్దలు సీఎం రేవంత్ రెడ్డిని కలవడంపై నిర్మాత సురేష్‌బాబు ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. ఈ విషయంలో పరోక్షంగా అతడు బన్నీకే క్లాస్ పీకినట్లు కామెంట్స్ చూస్తే స్పష్టమవుతోంది. "పబ్లిక్ ప్లేస్ లో ఉన్నప్పుడు ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలి. అది తెలిస్తే ఇలాంటివి జరగవు. అది అందరం తెలుసుకోవాలి. పిల్లలకు కూడా నేర్పించాలి. ఈ సమస్య ప్రజలు సృష్టించింది కాదు. మన తీరు వల్లే ఇలా జరుగుతుంది. అందుకే అలాంటి ప్లేస్ లలో ఎలా ఉండాలో తెలుసుకోవాలి. ఇంట్లో ఎగురు, డ్యాన్స్ చెయ్.. ఏమైనా చెయ్. బయటకు వచ్చినప్పుడు కాస్త పద్ధతిగా ఉండాలి కదా" అని ఓ ఇంటర్వ్యూలో సురేష్ బాబు



అంటున్న వీడియో ఎక్స్ లో వైరల్ గా మారింది.

**ఒక్కడి వల్లే ఇండస్ట్రీ తలదించుకుంది: తమ్మారెడ్డి**

అటు మరో నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ కూడా అల్లు అర్జున్ వ్యవహారంలో మొదటి నుంచీ అతన్నే తప్పు బడుతున్నాడు. తాజాగా మరోసారి ఈ అంశంపై స్పందిస్తూ.. అతనొక్కడి వల్ల ఇండస్ట్రీ మొత్తం తల దించుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశాడు. "ఇప్పుడు ఇండస్ట్రీ మొత్తం వెళ్లి చీఫ్ మినిస్టర్ గారి దగ్గర తలవంచుకొని నిల్చోవాల్సిన అవసరం ఏమొచ్చింది. ఒక మనిషి కోసం. ఆ వ్యక్తి ఈ తప్పు సొంతం చేశాడా? ఏం జరిగిందో తెలియదు.

మర్డర్ ఆయన చేశాడని నేను అనడం లేదు. ఆయన రోడ్ షో చేయడం లాంటివి తెలియకుండా ఆయన బాధ్యుడయ్యాడు. దానికి ఆయన ప్రేరేపితుడై చేశాడా సొంతంగా చేశాడా నాకు తెలియదు. ఏదైనా తప్పు తప్పే. ఈ తప్పు జరిగిన తర్వాత కూడా దానిని కవర్ చేయడానికి మళ్లీ కొన్ని అబద్ధాలు ఆడటం.. దీనివల్ల మొత్తానికి ప్రభుత్వానికి, ఇండస్ట్రీకి ఇది ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. ఇండస్ట్రీ పెద్దలందరూ కలిసి అక్కడికెళ్లి కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని రాజీ అంటామో, తలవంపులు అంటామో ఏమంటామో తెలియదు. ఒక మనిషి కోసం, ఒకరి అహం కోసం మనమందరం తలవంచాల్సి వస్తోంది" అని తమ్మారెడ్డి అనడం గమనార్హం.

పుష్ప 2 ప్రీమియర్ షో కోసం అల్లు అర్జున్ డిసెంబర్ 4న సంధ్య థియేటర్ కు వెళ్లడం, అక్కడ రేవతి అనే అభిమాని తొక్కిసలాటలో చనిపోవడం, దానికి అల్లు అర్జున్ చేసిన రోడ్ షోనే కారణమని పోలీసులు తేల్చడంతో ఈ వివాదం ముదిరింది. చివరికి ప్రభుత్వం వర్సెస్ సినిమా ఇండస్ట్రీ అనేంతలా పరిస్థితి మారిపోయింది. ఇదే అంశంపై చర్చించడానికి సినీ పెద్దలంతా దిల్ రాజు నేతృత్వంలో వెళ్లి సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు.

# మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ నేతలు

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట బ్యూరో**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు హాజరు కానున్నారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, ఎంపీలు, ప్రతినిధుల బృందం మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం



మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది.

వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది.

**రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.**

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**



ప్రముఖ ఆర్థిక వేత్త,మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.

ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ భౌతికంగా దూరమైనా మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారన్నారు.

నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు.2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు.

కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు.

అయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలుచేస్తున్నాయన్నారు.

ఒక రాజనీతిజ్ఞుడు,పండితుడు,మౌన ముని, మేధావి ,ఆర్థికవేత్త,దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**

**సిద్దిపేట టైమ్స్, దుబ్బాక ప్రతినిధి**




మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు . శుక్రవారం రోజున దుబ్బాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగర రవి మన్మోహన్ సింగ్ గారి చిత్ర పటానికి పులమాల వేసి తన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను గుర్తుకు చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ఉపాధ్యక్షులు, కడుదురి నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి. కోనాపురం బాలు యాదవ్, ఆకుల భరత్, అనంతుల రాజు. తదితరులు పాల్గొన్నారు..

# మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు

**- మున్సిపల్ ఛైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్**

**- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు**

**సిద్దిపేట టైమ్స్:మెదక్ ప్రత్యేక ప్రతినిధి:**



మాజీ భారత ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతి ఈ దేశానికి తీరని లోటు అని మెదక్ మున్సిపల్ ఛైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం రాత్రి అనారోగ్యంతో మన్మోహన్ సింగ్ మరణించడం బాధాకరం అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా చీఫ్ ఎకనామిక్ అడ్వైజర్గా , ఫైనాన్స్ సెక్రటరీ, RBI గవర్నర్ , డిప్యూటీ చైర్మన్ ప్లానింగ్ కమీషన్, ఆర్థిక మంత్రి మరియు భారత ప్రధాన మంత్రిగా దేశానికి సేవ చేసారని ఆయన అన్నారు. మృదుస్వభావి, హుందాగా, ఎల్లప్పుడూ గౌరవప్రదంగా ఉండే మహోన్నత వ్యక్తిత్వం ఆయనది అని అన్నారు. 1991, 1992 లలో ఆర్థిక సంస్కరణలు చేసి భారత ఆర్థిక వ్యవస్థను సరైన గాడిలోకి నడిపించిన వ్యక్తి అని సంబోధించారు. గ్రామీణ ఉపాధి హామీ హక్కు చట్టం సమాచార హక్కు చట్టం,విద్యహక్కు చట్టం , ఆహార భద్రత మరియు భూ సేకరణకు సంబంధించిన విప్లవాత్మక చట్టాలను చేసిన ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అని ఆయన అన్నారు. అనంతరం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హాఫీజ్ మొల్సాబ్, కౌన్సిలర్ లు లక్ష్మినారాయణ, రాగి అశోక్, దాయర రవి, పరుశురాం గౌడ్, సలీం, బూపతి యాదవ్, బానీ, సాదిక్, మహేశ్,
ఉమర్, భరత్ గౌడ్, దేవులా, గూడూరి క్రిష్ణ, అమీర్, గూడూరి శంకర్, మహేందర్ లతో పాటు పాల్గోన్నారు.

# మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం

**- దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకుపోయిన గొప్ప మహానుభావుడు మన్మోహన్ సింగ్**

**- తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్**

**- వారి సేవలకు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటాం**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్**

**సిద్దిపేట్ టైమ్స్, దుబ్బాక ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి ఆధ్వర్యంలోనే జరిగిందని వారికి ఈ ప్రాంత ప్రజలు ఎంతగానో రుణపడి ఉన్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రోజున దుబ్బాక పట్టణంలో తెలంగాణ చౌరస్తా వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .....దేశ ఆర్థిక వ్యవస్థను అలాగే రిజర్వ్ బ్యాంక్ చైర్మన్ గా ఈ దేశాన్ని ఆర్థిక వ్యవస్థలో ముందుకు తీసుకుపోయిన మన్మోహన్ సింగ్ గారు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయం వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నమని అన్నారు. తన ప్రభుత్వానికి పూర్తిస్థాయి మెజార్టీ లేకున్నా రాజ్య సభలో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మన్మోహన్ ఆమోద ముద్ర వేయించారని, అత్యంత వ్యూహాత్మ కంగా తెలంగాణ బిల్లునూ ఉభయసభల్లో గట్టెక్కిం చారని ,ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆయన హయాంలోనే రూపుదిద్దుకొందన్నారు. ఢిల్లీకి మరోవైపు జేవర్ ఎయిర్పోర్టుకూ భూసేకరణ చేపట్టి పునాదులు వేశారని, దేశ రాజధానితోపాటు చాలా నగరాల్లో మెట్రో రైలును విస్తరించారన్నారు. మన్మోహన్ హయాం లోనే ప్రతిభాపాటిల్ రాష్ట్రపతి పీఠమెక్కారని, తొలిసారి ఒక మహిళను దేశ అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టిన ఘన కీర్తి ఆయన సర్కారుదే! మన్మోహన్ హయాంలోనే సేల్స్ ట్యాక్స్ స్థానంలో వ్యాట్ ప్రవేశపెట్టారని, జీఎస్టి విధానాన్ని తెరమీదకు తీసుకొచ్చి.. రాష్ట్రాల మధ్య సమన్వయ సాధనకు ప్రయత్నాలు ప్రారంభించారన్నారు

ఆయన ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలకు సంబంధించిన మౌలిక వసతులు పెంపొందించడానికి నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ను ప్రారంభించిందని, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడానికి జవ హర్లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూవల్ మిషన్ ను ప్రారంభించి ఏడేళ్లలో 20 బిలియన్ డాలర్లు ఖర్చు చేసి దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన ముందు నేడు లేకపోవడం చాలా బాధాకరమన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, శ్రీరామ్ నరేందర్, తునికి సురేష్ , మల్లు గారి రామచంద్రారెడ్డి,గడ్డం భగవాన్ ,శ్రీనివాస్ రెడ్డి విజయ్ కుమార్, యూత్ నాయకులు కడవేరుగు గోపి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- సంక్షేమ హాస్టళ్లు సమస్యల కుంపటిలా మారాయి**

**- ఫుడ్ పాయిజన్ తో పిల్లలు మరణిస్తున్న పట్టింపు లేదు**

**- విద్యార్థుల పక్షాన ఏబీవీపీ పోరాటం**

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు**

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట**



గత ప్రభుత్వం రాష్ట్రంలో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తే ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని అలాగే కొనసాగించి విద్యార్థుల కు తీవ్ర అన్యాయం చేస్తుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సామాజిక అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా ఉన్న తెలంగాణ రాష్ట్రం నేడు పాలకుల స్వార్థపూరిత ఆలోచనల వల్ల ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టల్లు సమస్యల కుంపటిల మారాయన్నారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏబీవీపీ నాయకులతో కలిసి రాష్ట్ర కార్యదర్శి రాంబాబు మాట్లాడారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా... ఏబీవీపీ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ.... విద్యార్థుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. సిద్దిపేట పట్టణంలో ఈనెల 23 24, 25వ తేదీలలో జరిగిన రాష్ట్ర మహాసభల్లో మూడు తీర్మానాలు ఆమోదించామన్నారు. మహాసభల్లో ఆమోదించిన విద్యారంగ సమస్యల తీర్మానాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. విద్యార్థి, నిరుద్యోగులు కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ ను గద్దెనెక్కిస్తే కాంగ్రెస్ కూడా అదే బాటలో పరిపాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ఇతర రాష్ట్రాల్లో విద్య కు 14 శాతం నిధులు కేటాయిస్తే, తెలంగాణలో విద్య కు 7 శాతం నిధులు కేటాయించడం సరికాదన్నారు. గురుకులల్లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో చనిపోతున్నా ప్రభుత్వం నిమ్మకు నిరెత్తినట్లు వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. 144 సెక్షన్ విధించి, హైదరాబాద్ లో విద్యార్థులు గుమికూడకుండా చేస్తున్నారని, ప్రయివేటు యూనివర్సిటీలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. ఏబీవీపీ నినాదం ఇస్తే ఆచరిస్తోందని, ఎక్కడ విద్యార్థులకు సమస్యలు తలెత్తినా, అక్కడ ఏబీవీపీ పోరాటం చేస్తుందన్నారు. ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు అన్ని వర్గాల ప్రజలకు ఏబీవీపీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ వివేక్ వర్ధన్, జిల్లా కన్వీనర్ ఆదిత్య, నగర కార్యదర్శి పరశురాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫణిందర్ పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీకి అందరూ హాజరు కావాలి

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

చేర్యాల పట్టణంలోని రేణుకా గార్డెన్లో నేడు (శనివారం) సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఉంటుందని దానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ విధిగా హాజరు కావాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర రావు కోరారు. మధ్యాహ్నం 12 గంటలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా జరుగుతుందని ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పార్టీ కార్యవర్గం అనుబంధ కమిటీల బాధ్యులు వార్డు ఇన్చార్జులు అధ్యక్ష కార్యదర్శులు
నాయకులు, కార్యకర్తలు ప్రజలు విధిగా హాజరు కావాలని కోరారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్

**- బిజెపి సీనియర్ నాయకుడు ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్**

**సిద్దిపేట టైమ్స్ తోగుట:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పాలనలో విఫలం అయింది అని తొగుట మండల, బిజెపి సీనియర్ నాయకుడు ఆత్మకూరి శ్రీకాంత్ యాదవ్, మాట్లాడుతూ సంవత్సరం పూర్తి చేసుకున్న రేవంత్ సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని. ప్రజా సంక్షేమ పాలన పక్కన పెట్టి . ప్రతిపక్షాల మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని , ఇటీవల అసెంబ్లీ లో సినీ నటుడు అల్లు అర్జున్ పై సుదీర్ఘమైన చర్చ చేసిన సీఎం రేవంత్ రెడ్డికి, గురుకులలో చనిపోతున్న విద్యార్థులు గుర్తుకు రావడం లేదా అని అన్నారు .ప్రజల సమస్యలపై పోరాడకుండా ప్రజల దృష్టి మరల్చి కార్యక్రమం రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వహిస్తుందినీ అన్నారు భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో భారతదేశం పురోగమిస్తోందనీ . తెలంగాణ రాష్ట్రం లో ఇటీవల నిర్వహించిన బిజెపి పార్టీ సబుత్వలకు మంచి స్పందన వచ్చిదాని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జయకేతనం ఎగురవేస్తుంది అని. తెలంగాణ లో బిజెపి బలపడుతుంది అన్నారు

# మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షడు అక్కం స్వామి**

**సిద్దిపేట టైమ్స్ తోగుట;**

మాజీప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరనిలోటన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షడు అక్కం స్వామి.అన్నారు మండల కేంద్రామైన తోగుట లో ఆయన చిత్ర పటనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని మృతి చెందడం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఆయన తీసుకొచ్చిన ఆర్థిక సంస్కర ణలు దేశానికి ఎంతో ఉపయెగ పడ్డాయని గుర్తు చేశారు.ఆయన మృతి పట్ల సంతాపం ప్రకటించి నాయకులంతా రెండు నిముషాలు మౌనం పాటించారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పాగల కొండాల్ రెడ్డి.బుర్ర నర్సింలు.నాయకులు సిద్ది శ్రీనవాకర్ రెడ్డి.నిరంజన్ రెడ్డి.భూపాల్ రెడ్డి గూంటి యాదగిరి మాష్టి కనకయ్య బుచ్చగౌడ్ రెడ్డి.ఉప్పలయ్య.కృష్ణ.బి స్వామి.సత్తయ్య.రమేష్.చేత్రి కనకయ్య.యాదగిరి గౌడ్.యాదయ్య.దేవునూరి రామయ్య.బెజ్జమైన ప్రవీణ్.బస్కర్ రెడ్డి.హనుమంత రెడ్డి. నర్సింలు.బరత్ షపి తో పాటు తదితరులు పాల్గొన్నారు...

# దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలు మరువలేనివి



**- జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి**

**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

సాధారణ కుటుంబంలో పుట్టి దేశానికి ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించిన స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. మన్మోహన్ సింగ్ మరణించిన సందర్భంగా శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ యూపీఏ హయాంలో 2004 నుండి 2014 వరకు దేశ ప్రధానిగా వ్యవహరించి దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని అన్నారు. 1991లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పీవీ నరసింహారావు మన్మోహన్ సింగ్ ను ఆర్థిక శాఖ మంత్రిగా తన క్యాబినెట్ లోకి ఏరికోరి తీసుకున్నారని ఇద్దరూ కలసి దేశ ఆర్థిక రథాన్ని పరుగులు పెట్టించారని అన్నారు. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నాటి మంత్రి చిదంబరంతో కలిసి సఫలీకృతులయ్యారని గుర్తు చేశారు. ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు, సమాచార హక్కు చట్టం, ఉపాధి హామీ పథకం, అమెరికాతో అణు ఒప్పందం, చంద్రయాన్, విద్య హక్కు చట్టం లాంటి ఎన్నో ఆయన పాలనలో రూపుదిద్దుకున్నాయని అన్నారు. ప్రధానమంత్రిగా ఆర్థిక మంత్రిగా ఆయన దేశానికి అందించిన సేవలు మర్చిపోలేనివని అన్నారు. అలాంటి వ్యక్తిని కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము రవి, పుర్మా ఆగం రెడ్డి, తోళ్ళ రాజేశ్వరి, వంగ జయ, దాసరి శ్రీకాంత్, ఆడెపు నరేష్, శ్రీనివాస్ గౌడ్, ముస్త్యాల కిష్టయ్య, జీవన్ రెడ్డి, ఆడెపు చంద్రయ్య, తడక లింగమూర్తి, కాజా, వెంకటయ్య, శ్రీనివాస్, జవహరుద్దీన్, లింగం, ప్రసాద్ తదితరులున్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సిద్దిపేట టైమ్స్,మద్దూరు/ధూళిమిట్ట:**

**నేడు ఉదయం 10 గంటలకు మద్దూరు,ధూళిమిట్ట మండల కేంద్రాలలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయనున్నట్లు మద్దూరు,ధూళిమిట్ట తహసీల్దార్ లు రహీం,మధుసూదన్ లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.మండలాలోని లబ్ధిదారులు అందరూ సకాలంలో హాజరు కావాలని వారు తెలిపారు.**

## వివాహ వేడుకలో పాల్గొన్న పారిశ్రామికవేత్త, కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి



**ది సిద్దిపేట టైమ్స్**

**జహీరాబాద్ డిసెంబర్ 28:**

గురువారం రాత్రి హైదరాబాద్ మహానగరంలోని బండ్లగూడ ఓఆర్ ప్యాలేస్ లో జరిగిన కోహీర్ కు చెందిన ఆర్కె ట్రాన్స్పోర్ట్ అధినేత ఎండి. రహేమత్ అలీ,కూతురు మాజీ ఎంపీపీ ఎండి. షౌకత్ అలీ మేన కోడలి వివాహ వేడుకలో ప్రముఖ పారిశ్రామికవేత్త కాంగ్రెస్ నాయకుడు కె.ప్రసాద్ రెడ్డి,హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోహీర్ మండల మాజీ వైస్ ఎంపీపీ ఎండి.షాకీర్ అలీ,సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సహాయం



**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన కుడారి రాజమ్మ మల్లయ్య దంపతులు మరణించడంతో అనాధలుగా మారిన ముగ్గురు పిల్లలకు జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి సమక్షంలో శుక్రవారం నాయకులు ఐదువేల ఆర్థిక సహాయాన్ని అందించారు. అనాధలుగా మారిన ముగ్గురు పిల్లలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారం రోజుల క్రితం రాజమ్మ మృతి చెందగా పది సంవత్సరాల క్రితం మల్లయ్య మృతి చెందాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి రాకేష్ కృష్ణన్, జనగామ యువజన నియోజకవర్గ అధ్యక్షుడు కర్క సంతోష్ రెడ్డి నాయకులు జింకల మోహన్, మేడి చెల్మి రాకేష్, తడకపల్లి ఆశయ్య, జడల ఎల్లయ్య, బందిగ దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## జలమండలి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారుకు విజ్ఞప్తి



**సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :**

జలమండలి ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జలమండలి కంగారు యూనియన్ అధ్యక్షుడు మొగుళ్ళ రాజిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. నరేందర్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి జలమండలి కార్మిక ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. వేతనాల పెంపు, కార్మికుల ఉద్యోగుల క్రమ బద్దీకరణ, ప్రమోషన్లు తదితర సమస్యలు ఉన్నాయని ఆయన గుర్తు చేశారు. జలమండలి ఉద్యోగులకు హెల్త్ కార్డులు జారీ చేయాలని ఐఎన్టియుసి జలమండలి కంగారు యూనియన్ ముఖ్యమంత్రికి విజ్ఞాపనపత్రం సమర్పించిందని తెలిపారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారమయ్యేలా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఐఎన్టీయూసీ నేతలు పాల్గొన్నారు.

## ఈ నెల 29వ తేదీన జనగామ లో జరిగే 3 వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**- రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్**

**సిద్దిపేట టైమ్స్ తొగుట:**

జనగామ లో జరిగే 3వ మహాసభకు అదిక సంఖ్య రజకులు తరలి రావాలని ఆహ్వానం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం తొగు ట మండల కేంద్రంలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సంద్భంగా మాట్లాడుతూ ఈనెల 29న జనగామ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర 3వ మహసభ కు రావాలని కోరారు. 3వ మహాసభ కు జిల్లాలో ఉన్న రజక విద్యావేత్తలు, మేదావులు, నాయకులు, మహిళలు, తరలివచ్చి విజయ వంతం చేయాలని ఆయన కోరారు. రాబోయే రోజుల్లో రజకుల హక్కుల కోసం పోరాటం చేయ వలసిన అవసరం వుందన్నారు. మండల వ్యాప్తం గా అన్ని గ్రామాలలో ఉన్న రజకులు బారి ఎత్తున పాల్గొలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ అధ్యక్షుడు చింతకింది కరుణా కర్, మండల నాయకులు గౌరారం సత్తయ్య, జూపల్లి నర్సింలు, రాచకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల వాహనాలను నిప్పటించి దగ్ధం చేయడం బాధాకరం



- దుండగులు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలి పోలీసులకు ఆదేశం
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య
- ట్రెస్మా ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం
- ట్రెస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ అక్బరుపేట/భూంపల్లి**

అక్బర్ పేట భూంపల్లి మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల గుర్తు తెలియని దుండగులు గోల్కొండ మోడల్ స్కూల్ వాహనాలను నిప్పంటి దగ్ధం చేశారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య,ట్రెస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి లు కలిసి శుక్రవారం రోజున స్కూల్ ప్రిన్సిపల్ రవిని పరామర్శించారు. ఈ సందర్భంగా బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, పాఠశాల సంబంధించిన వాహనాలను గుర్తు తెలియని దుండగులు నిప్పంటించి దగ్ధం చేయడం బాధాకరమన్నారు.దుండగులను పట్టుకొని ఎంతటివారైనా శిక్షించాలని పోలీసులకు ఆదేశించడం జరిగిందన్నారు. అధైర్య పడొద్దు తాము అంతా అండగా ఉన్నామని తమవంతు కృషి చేస్తామన్నారు. అనంతరం ట్రెస్మా రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాలకు అండగా ట్రెస్మా ఉంటుందని దుండగులను శిక్షించేలా పోలీసులకు తెలిపడం జరిగిందని అన్నారు.ట్రెస్మా తరుపున పాఠశాలకు ఆర్థిక సహాయం రూ.105,000 ప్రకటించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో , జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి కుంట రాజు, ట్రెస్మా జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకు పోయి మహానుభావుడు మన్మోహన్ సింగ్

- -ఆయన మరణం భారతదేశానికి తీరని లోటు
- -వారి సేవలు చిరస్మరణీయం
- -తీగుల్ మాజీ సర్పంచ్ కప్పర భాను ప్రకాష్

**సిద్దిపేట్ టైమ్స్ , జగదేవపూర్**

దేశ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్లిన మహానుభావుడు మన్మోహన్ సింగ్ అని వారు చేసిన సేవలను తెలంగాణ ప్రజలు మరువరుని తీగుల్ తాజా మాజీ సర్పంచ్ కప్పరభను ప్రకాష్ రావు శుక్రవారం రోజు జగదేవపూర్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ చౌరస్తా వద్ద మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందగా తాజా మాజీ సర్పంచ్ రావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఆయన పదేళ్లపాటుగా భారత ప్రధానిగా సేవలందించారని దేశాన్ని సుదీర్ఘకాలంతోపాటు పరిపాలించిన వారిలో ఒకరిగా ఆయన నిలిచారని అన్నారు. అంతేకాకుండా 10 సంవత్సరాల పదవి కాలంలో ఉపాధి హామీ గ్రామీణ అభివృద్ధి అనేక



పథకాలకు ఆయన అమలు చేశారని తెలంగాణ రాష్ట్ర బిల్లులను మన్మోహన్ సింగ్ హయాంలో ఉన్న ఏర్పాటు అయిందని అన్నారు. మన అయన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నమని అన్నారు. ముఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నరసింహులు, కాంగ్రెస్ నాయకులు అంజాత్ , గౌస్ , అబ్బు, కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ ఆశయ్య, తదితరులు పాల్గొన్నారు

## పీడీఎస్యూ సిద్దిపేట జిల్లా నూతన కమిటీ ఎన్నిక.





**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట**

విద్యారంగ సమస్యల పై మరియు శాస్త్రీయ విద్యాసాధన కోసం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) గత 50 సంవత్సరాలుగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం సిద్దిపేటలో జరిగిన సంస్థ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ తెలిపారు. సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడిగా దేవులపల్లి రమేష్(నంగునూరు), జిల్లా ప్రధాన కార్యదర్శిగా గ్యార గణేష్(సిద్దిపేట) లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. వీరితో పాటుగా జిల్లా ఉపాధ్యక్షులుగా హరిప్రసాద్(కోహెడ) ,జిల్లా సహాయ కార్యదర్శిగా కిరణ్(దుబ్బాక), జిల్లా కోశాధికారిగా కుమార్(గజ్వేల్) లతో పాటుగా మరో నలుగురిని జిల్లా కమిటీ సభ్యులుగా సాయి కిరణ్,ఆనంద్, ప్రకాష్, నితిన్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు రమేష్ ప్రధాన కార్యదర్శి గణేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఉద్యమాలు చేస్తామని, తమ మీద నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు నాగరాజు, ఉదయ్, రాజు, నవీన్ ,గణేష్,ప్రవీణ్ ,మధు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ను తెలంగాణ ప్రజలు ఎన్నడూ మరవబోరు : నవాబు రాచిరెడ్డి

**సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా సదాశివపేట. మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ రాష్ట్రం సాకారమయినందున ఆయనను రాష్ట్ర ప్రజలు ఎన్నడూ మరవబోరని సంగారెడ్డి జిల్లా తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షుడు నవాబు రాచిరెడ్డి అన్నారు. మన్మోహన్ సింగ్ మరణంతో దేశం గొప్ప ఆర్థికవేత్తని కోల్పోయిందని తమ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా రాచిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కోసం ఎన్నో పోరాటాలు, రాజకీయ నిర్ణయాలు జరిగినప్పటికీ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న హయాంలోనే ఉభయ సభల్లో రాష్ట్ర ఏర్పాటు బిల్లు ఆమోదం పొందిందని రాచిరెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ డాక్టర్ సాబ్ అర్థం చేసుకుని స్వేచ్ఛా స్వాతంత్ర్యములను ఆపాదించి పెట్టి తెలంగాణ చరిత్ర పుటల్లో మకుటాయమానంగా నిలిచారని ఆయన పేర్కొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి..




**- డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్**

**సిద్దిపేట టైమ్స్, చిన్నకోడూరు**

భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమాన్ని డిబిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.శుక్రవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సికింద్లాపూర్ గ్రామంలో దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ ప్రతి మనిషికి స్వేచ్ఛ, సమానత్వం సోదరభావం, విద్య,ఉపాధి, సమస్త రంగాలలో సమన్యాయన్ని, సమానత్వాన్ని రాజ్యాంగ అందించిదన్నారు. భారత రాజ్యాంగంతోనే అనేక హక్కులు కలిగి ఉన్నామన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ అందించిన రాజ్యాంగము ప్రమాదంలో ఉన్నది తప్పకుండ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్, రాజు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళి



**సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణం శాంతినికేతన్ విద్యాలయంలో మాజీ ప్రధాని గౌరవనీయులు శ్రీ మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. గురువారం రోజు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మరణ వార్త దేశ ప్రజలకు తీరని శోకసముద్రం వైపు నడిపింది. దేశ ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ గారు ఆర్థికంగా భారతదేశాన్ని బలమైన దేశంగా బడ్జెట్ రూపొందించే మహోన్నతమైన వ్యక్తిగా భారత ప్రజలు వారిని మరచిపోరు ,వారి సేవలు మరిచిపోలేరు. మన్మోహన్ సింగ్ గారి లాంటి మహనీయులు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి అరవిందశ్రీ అన్నారు .భారత ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి సందర్భంగా శుక్రవారం నాడు పాఠశాలకు సంతాపంగా సెలవు ప్రకటించి శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి అరవిందశ్రీ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మన్మోహన్ సింగ్ మరణం తీరని లోటు

**- టీపీసీసీ అధికార ప్రతినిధి, బండారు శ్రీకాంత్ రావు**

సిద్దిపేట టైమ్స్,గజ్వేల్



ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల టీపీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని, మేధావిని, ఆర్థికవేత్తను కోల్పోయిందని అన్నారు. ఆయన ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ భౌతికంగా దూరమైనా ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటాయన్నారు. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రిగా ముందుచూపుతో గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి దేశంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని కొనియాడారు. 2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదికపై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని, యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా ఆయన దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని కొనియాడారు. ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారన్నారు. కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. ఆయన పాటించిన శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారత దేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి,ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పూడ్చలేనిదని స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## విద్యావంతులైన మనం
# కులం కోసం, సంఘం కోసం కృషి చేయాలి




**- సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడాల రామ్మోహన్**

**- పద్మశాలి నూతన ఉద్యోగుల సంఘం ఎన్నిక**

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట

పద్మశాలిగా పుట్టినందుకు గర్విస్తూ విద్యావంతులైన మనం, మన కులం కోసం, మన సంఘం, పట్టిష్టత కోసం కృషి చేయాలని సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మామిడాల రామ్మోహన్ అన్నారు. మన పరిధిలో మనమందరం ఒకరినొకరు సహకరించుకోవడం మన కనీస బాధ్యత అన్నారు. సిద్దిపేట జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం ఎన్నికలు సిద్దిపేట మార్కండేయ దేవాలయ ఆవరణలో గురువారం ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిడాల రామ్మోహన్ మాట్లాడుతూ.. సమాజంలో నివసించే మనం మన పద్మశాలి కులంలో ఒక బాధ్యత గల వారమని అన్నారు. వ్యక్తిగత పరిచయాలు పెరుగుతాయని తద్వారా మన పనులను తొందరగా నెరవేర్చుకోవచ్చని, ఐకమత్యమే బలమని అన్నారు. పద్మశాలీలందరూ ఐకమత్యంతో మన కులంలో వెనుకబడిన వారికి సహాయ, సహకారాలు అందించడం మన కనీస ధర్మం అన్నారు. సంఘం ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్ మాట్లాడుతూ మనం ఒకరినొకరు గౌరవించుకోవాలన్నారు. తోచినంత హితోదికంగా బీద వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. మనలో ఇగో పక్కకు పెట్టి, సంఘం నాకేమిచ్చిందని కాకుండా నేను సంఘానికి ఏం సేవ చేసాను అని ఆలోచించాలన్నారు. ఎన్ని డబ్బులు ఇచ్చినా ప్రయోజనం ఉండదు కానీ ఒక మాట, ఒక సలహా, ఒక సూచన, వల్ల ఒక మంచి ప్రయోజకులను చేయవచ్చునని అన్నారు. మన కులంలో పరిచయాలు పెరుగుతాయన్నారు. కాబట్టి వధూవరులను తొందరగా వెతుక్కోవచ్చు అన్నారు.

ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు నరసింహులు, ఉపాధ్యక్షులు లగిసెట్టి రాజు, పి. రాజు, సత్యనారాయణ, బి. స్వామి, కుమార్, జాయింట్ సెక్రెటరీలు సాయి, అనిల్ కుమార్, ప్రియాంక, సురేష్, ప్రచార కార్యదర్శులు రాజేందర్ ప్రసాద్, జమున రాణి, కోశాధికారిగా రచ్చ రమేష్, కార్యవర్గ సభ్యులుగా నందాల రవికుమార్, రమేష్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ చతుర్వేది, దేవేందర్, అనిల్ కుమార్, బిక్షపతి, శ్రీధర్, తిరుపతి, నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కూలీలకు 12 వేల ఆర్థిక సహాయ పథకానికి
# విధి విధానాలను రూపొందించండి

**- మంత్రి సితక్క కు దళిత ప్రజా సంఘాల వినతి.**

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట



భూమి లేని ఉపాధి హమి,రైతు కూలీల కు ఏడాదికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసే పథకాన్ని ప్రవేశపెట్టి విధివిధానాలను రూపొందించి అమలు చేయాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రికి దళిత, వ్యవసాయ ప్రజా సంఘాల నాయకులు విన్నవించారు. శుక్రవారం హైదరాబాద్ ప్రజాభవన్ లో మంత్రి నివాసంలో సీతక్క ను దళిత,ప్రజా సంఘాల నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించి చర్చించినట్లు దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ తెలిపారు. మంత్రి సానుకూలంగా స్పందించారని శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హమిలో బాగంగా ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ లో భూమి లేని ఉపాధి హమి రైతు కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజెస్తామని హమి ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన సభలలో కూలీల ఆర్థిక సహాయానికి దరఖాస్తులను స్వీకరించారన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో 1200 కొట్లను సైతం కేటాయించారన్నారు.. ఇటివల డిప్యూటీ సియం, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి గారు కూలీల ఆర్థిక సహాయ పథకాన్ని డిసెంబరు 28 నుండి అమలు చెస్తామని వేర్వేరు గా ప్రకటించినప్పటికి ఈ ఫధకం అమలు కు నేటికి మార్గదర్శకాలను విడుదల చేయలేదన్నారు. కాని పత్రికలలో వివిధ కథనాల ప్రకారం భూమి లేని వారికి,ఉపాధి హమిలో వంద రోజులు పూర్తి చెసిన కూలీలకు మాత్రమే ఈ పథకం వర్తిస్తున్నది ప్రచారం జరుగుతుందన్నారు. కాని గత పదేళ్ళుగా బిజెపి అధ్వర్యంలో ని కేంద్ర ప్రభుత్వం నిధులను తగ్గించడం,ఆన్ లైన్ హాజరు ఎన్.యం.ఎస్.ఎస్, అధార్ బెసెడ్ పెమెంట్ పేరుతో ఉపాధి పథకాన్ని ఎత్తివేయాడానికి చెస్తున్న కుట్రలో బాగంగా కూలీలకు సక్రమంగా పనులు కల్పించడం లేదన్నారు. చెసిన పనికి సకాలంలో వేతనాలు అందడం లేదన్నారు. కనీస వేతనం చెల్లించకపోవడంతో ఉపాధి హమి కూలీలు ఉపాధి హమి పని పట్ల విముఖత చూపించాల్సిన పరిస్థితి కి నెట్టబడ్డారన్నారు. వందరోజుల పని లక్షాలాది కుటుంబాలకు అందలేదని, కేంద్ర ప్రభుత్వ యంజి ఎన్ ఆర్ ఇజి ఎస్ వెబ్ సైట్ ప్రకారమే 202324 ఆర్థిక సంవత్సరంలో కేవలం 1,34,963 లక్షల కుటుంబాల కు,202425 ఆర్థిక సంవత్సరంలో కేవలం 30,380(26122024 నాటికి) వేల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని దినాలు కల్పించారన్నారు. కనుక వందరోజుల ప్రతిపాదికన ఆర్థిక సహయం అందజెస్తే లక్షలాది మంది కూలీలలు నష్టపొతారన్నారు. భూమిలేని మరియు ఒక ఎకరం లోపు భూమి వున్న కుటుంబాలకు ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు.

ఉపాధి హమి పథకం లో వంద రోజులు పూర్తి చెసిన వారికి పరిమితం చేయకుండా రాష్ట్రంలో 53 లక్షల ఉపాధి హమి జాబ్ కార్డులో పెర్లు వున్న 1.10 కోట్ల కూలీలకు అమలు చెయాలన్నారు. విడతలో వారిగా కాకుండా ఒకెసారి 12 వేలు చెల్లించాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఏడాదికి ఒకసారి 12 వేలు కాకుండా ప్రతి నెల 3 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పట్టణ, మహిళ గృహ తదితర అసంఘటిత కార్మికుల కు ఈ పథకాన్ని వర్తింప చేయాలన్నారు. గ్రామిణ ఉపాధి హమి కూలీలకు రైతుభీమా లాగా కూలీ భీమా పథకాన్ని అమలు చేయాలని కొరారు. ఒంటరి మహిళలు, వికలాంగుల కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సియం ప్రజావాణి లో సైతం పిర్యాదు చెశామని శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నేతలు నాగయ్య, వెంకట్రాములు, విస్సా కిరణ్, స్కైబాబ్ బాబు, కొండల్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ మరణం
# దేశానికి తీరని లోటు

**- గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు**

సిద్దిపేట టైమ్స్, గజ్వేల్



దేశం ఆర్థికంగా క్లిష్ట సమయంలో వున్నప్పుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెచ్చిన ఆర్థిక సంస్కరణలను అమలు చేయడంలో ఆర్థికరంగ నిపుణుడుగా తన విద్వత్తును ప్రదర్శించారని కాంగ్రెస్ నాయకులు మడపు భూమిరెడ్డి గాడి పల్లి భాస్కర్ తదితరులు పేర్కొన్నారు. పీవీ మనసు గెలిచిన మన్మోహన్ సింగ్ అనేక ఉన్నత శిఖరాలకు చేరుకున్న భరతమాత ముద్దుబిడ్డ చెప్పారు. మన్మోహన్ సింగ్ మరణం సందర్భంగా శుక్రవారం గజ్వేల్ ఇందిరా పార్క్ వద్ద నివాళులు అర్పించి కాంగ్రెస్ నాయకులు మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడారు. భారత ప్రధానిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఉద్యమాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంపూర్ణ మద్దతు ప్రకటించి తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగడం చారిత్రక సందర్భం అని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు వారందించిన మద్దతును, చేసిన కృషిని తెలంగాణ సమాజం సదా గుర్తుంచుకుంటుందని అన్నారు. మిత భాషిగా, అత్యంత సౌమ్యుడుగా, జ్ఞానాన్ని సొంతం చేసుకున్న స్థిత ప్రజ్ఞత కలిగిన నేతగా, నేటి రాజకీయ నాయకులకు ఓ రోల్డ్ గోల్డ్ మోడల్ గా ఉన్న భారత ప్రధానిగా, దేశ ఆర్థిక మంత్రిగా, ఆర్బిఐ గవర్నర్ గా ఆర్థిక వేత్తగా మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలు గొప్పవి అన్నారు. ప్రధాని అనేక ఓడుకు దొడుగుల పరిస్థితులకు ఎదుర్కొంటూ సమర్థవంతంగా పని చేశారు. సమకాలీన చరిత్ర గుర్తుపెట్టు కుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ప్రజలకు పని కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ సింగ్ హయాంలోనే ప్రారంభించారు ఆర్ టి ఐ, యుఎస్ తో న్యూక్లియర్ డీల్, విద్యా హక్కు చట్టం, జాతీయ ఆహార భద్రత చట్టం, నేషనల్ హెల్త్ మిషన్, ఆర్థిక జిడిపి, పటిష్ట విదేశాంగ విధానాలతో ఆయన బలహీన ప్రధాని కాదని నిరూపించుకున్నారు. మన్మోహన్ సింగ్ మరణం భారత దేశానికి తీరని లోటని శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుభాష్ చంద్రబోస్, నక్క రాములు గౌడ్, నక్క రేగొండ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మన్మోహన్ సింగ్ మృతికి నివాళులు
# అర్పించిన కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ప్రతినిధి



మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ చౌరస్తాలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాకిస్తాన్ లో పుట్టి భారతదేశంలో విద్యను అభ్యసించి పీవీ నరసింహారావు మంత్రివర్గంలో ఉండి ఆర్థిక మంత్రిగా ఆర్థికవేత్తగా ప్రపంచ దేశాలు ఆర్థిక మాంద్యములో కొట్టుమిట్టాడుతున్నప్పుడు భారతదేశంలో అగ్రగామిగా నిలిపి మాకు సరిలేరని మా దగ్గర మేధావులు ఉన్నారని ఆర్థికవేత్తలు ఉన్నారని నిరూపించిన ప్రపంచంలో ఏకైక వ్యక్తి ఆయన అన్నారు.అటువంటి వ్యక్తిని గుర్తించి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 10 సంవత్సరాలు ప్రధానమంత్రిగా అవకాశం కల్పిస్తే భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్ర రాజ్యాల మీద నిలబెట్టిన ఘనత మన్మోహన్ సింగ్ కు దక్కిందన్నారు.అటువంటి వ్యక్తి ఆశలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రుణపడి ఉండాలని ఆయన తెలిపారు.అత్యున్నత మానవతావాది అయిన మన్మోహన్ సింగ్ ఆధునిక భారతదేశానికి నిజమైన నేతల్లో ఒక్కరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జీ స్టోర్ ను ప్రారంభించిన
# మైనంపల్లి హనుమంతరావు



సిద్దిపేట టైమ్స్ రామాయంపేట ప్రతినిధి

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో శుక్రవారం రోజు సిద్దిపేట చౌరస్తా కామారెడ్డి రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన జీ స్టోర్ సూపర్ మార్కెట్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు లాంఛనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.అనంతరం ఆయన సూపర్ మార్కెట్ లో ప్రత్యేక పూజలు చేశారు.తర్వాత ఆయనకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జీ స్టోర్ సూపర్ మార్కెట్ యజమాన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పల్లె రామచంద్రం గౌడ్,టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు



సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ప్రతినిధి

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం చెందినందును మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉంటూ పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రధాని మన్మోహన్ సింగ్ తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, పంజా మహేందర్, లింగం గౌడ్, మాజీ సర్పంచ్ కొమ్మాట సత్యనారాయణ, వై. వెంకటేశం,మోహన్ రెడ్డి,బాజా రమేష్,సామల మహేష్, శ్రీనివాస్ నాయక్, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,రాజేందర్ గౌడ్, బాగులు,నాగిరెడ్డి, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## దేశం మహోన్నత ఆర్థిక వేత్తను కోల్పోయింది

**- మాజీ ప్రధాని డా.మన్మోహన్ సింగ్ మృతిపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సంతాపం**

సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:



ప్రముఖ ఆర్థికవేత్త, భారతదేశ రాజకీయ, దౌత్య రంగాలలో విశేషముగా కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి, మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం, దేశానికి తీరని లోటని, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఒక ప్రకటనలో శుక్రవారం ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. భారతదేశ సాంఘికఆర్థిక రంగాలకు ఆయన చేసిన కృషి మరువలేనిది అన్నారు. ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టం, అటవీ నిర్వాసితులకు, గిరిజనులకు అటవీ భూమిపై హక్కు కల్పించే చట్టం మొదటి యూపీఏ ప్రభుత్వ హయాంలో..మన్మోహన్ సింగ్ ప్రదాని గా ఉన్నప్పుడు అమలులోకి రావడం విశేషమన్నారు. డాక్టర్ సింగ్ భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన దౌత్యవేత్తలలో ఒకరిగా కూడా గుర్తింపు పొందారన్నారు. ఆయన ప్రశాంతమైన మనస్తత్వం, మేధోపరమైన కఠినత్వంతో అంతర్జాతీయ వేదికపై సమర్థవంతమైన సంధానకర్తగా నిలబెట్టాయన్నారు. 2004 నుండి 2014 వరకు భారతదేశం యొక్క 14వ ప్రధానమంత్రిగా తన పదవీకాలం మొత్తం, డాక్టర్ సింగ్ విభిన్నమైన సంకీర్ణ ప్రభుత్వాన్ని, వివాదాలకు దూరంగా నిర్వహించారన్నారు. ఆయన మరణం దేశానికి తీరని లోటని, ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.

## మాజీ ప్రధానిమన్మోహన్ సింగ్ గారికి ఘన నివాళి



సిద్దిపేట టైమ్స్ శివంపేట్

ఈరోజు శివంపేట మండలంలో మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి కి ఘన నివాళి మరణ వార్త తెలిసి దిక్భ్రంతి కి లోనై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం ప్రకటించడం జరిగింది మౌనం పాటించడం జరిగింది వారి ఆత్మ శాంతి చేకూరాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ కందికొండ అశోక్ ఉషాగౌని శంకర్ గౌడ్ గణేష్ గౌడ్ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ సూర్యం చవాన్ బద్దు నాయక్ వెంకటేష్ నర్సింలు కిషన్ పండరి హమీద్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నేడు అయ్యప్ప స్వామి దేవాలయంలో. 18 వ మహా పడిపూజ..

**సిద్దిపేట్ టైమ్స్**
**రామాయంపేట ప్రతినిధి**



రామాయంపేటపట్టణములోని అయ్యప్ప స్వామి దేవాలయంలో 18 వ మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గౌరి గారి మల్లారెడ్డి గురు స్వామి. తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి, స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, గురు స్వామీ. మర్కు నగేష్ గురుస్వామి. దారం నాగరాజు, ఉదయ్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ గౌడ్, భరత్ కుమార్ (బాలు) అర్చకులు కపిల్ శర్మ, అమిత్ మిశ్ర తో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారనీ గురు స్వామి మల్లారెడ్డి తెలిపారు.. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు



**- హుస్నాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు**

**సిద్దిపేట్ టైమ్స్ హుస్నాబాద్ :**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అకాల మరణం పట్ల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉంటూ పది సంవత్సరాలు ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రధాని మన్మోహన్ సింగ్ తన వంతు సహాయ సహకారాలు అందించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 100రోజుల టిబి నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించిన 6 వార్డ్ కౌన్సిలర్ దేమియా దగ్గర




**సిద్దిపేట్ టైమ్స్ రామాయంపేట ప్రతినిధి**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని 6వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టీబీ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి 100 రోజుల కార్యచరణ కార్యక్రమం చేపట్టారు.పట్టణంలోని ఆరో వార్డులో ప్రజలకు టీబీ వ్యాధి టెస్టులు నిర్వహించి,శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించే కార్యక్రమాన్ని వార్డు కౌన్సిలర్ దెమే యాదగిరి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించి వారికి మందులను అందజేయడం జరిగిందని తెలిపారు.టీబీ వ్యాధిని సంపూర్ణంగా నివారించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అయన తెలిపారు.ఈ వ్యాధి నివారణకు ప్రజలు డాక్టర్లకు పూర్తి స్థాయిలో సహకరించాలని అయన తెలియపరచారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్,ఎంపీ హెచ్ఏ రాజేంద్ర కుమార్, ఆశా వర్కర్లు ప్రజలు పాల్గొన్నారు.

# కొడుకంచి వారి ఇంట్లో చాయ్ బిస్కెట్ మైనంపల్లి హనుమంతరావు



**సిద్దిపేట టైమ్స్ శివంపేట్**

**కొడకంచి శ్రీనివాస్ గౌడ్ ఇంటికి మర్యాద పూర్వక ఆహ్వానం మేరకు టీ స్నాక్స్ విందుకు వచ్చిన మైనం పల్లి హన్మంత్ రావు డీసీసీ ఆంజనేయులు గౌడ్ మహిపాల్ రెడ్డి వచ్చారు ఈ కార్యక్రమం లో కొడకంచి శ్రీనివాస్ గౌడ్ మండల్ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బసంపల్లి శ్రీనివాస్ రవీందర్ గౌడ్ గణేష్ గౌడ్ జంగం నాగేష్ ముఖ్య నాయకులు యువజన సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నరు**

# మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పడాల రాములు**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**



భారత మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పడాల రాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శివాజీ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ రెండుసార్లు దేశానికి ప్రధానమంత్రిగా పనిచేశారు. అనుకోకుండా ప్రధానమంత్రి అయిన ఊహాగానాలన్నింటినీ తారుమారు చేస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. మన్మోహన్ సింగ్ రాజకీయ వేత్తకంటే నైపుణ్యం కలిగిన ఆర్థికవేత్తగా తనదైన ముద్ర వేశారు.తన అవగాహన, విజ్ఞతతో దివాలా తీసిన భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడమే కాకుండా ప్రపంచానికి సరళీకరణ తలుపులు తెరిచి భారతదేశం ప్రపంచంలోనే ఆర్థిక సూపర్ పవర్‌గా మారడానికి మార్గం సుగమం చేశారు. ఆయన ఆర్థిక విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందడమే కాకుండా సామాన్యుల జీవితాల్లో కూడా పెద్ద మార్పు వచ్చింది. ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగాయి. ఆదాయం పెరిగింది. మన్మోహన్ సింగ్ విధానాలు భారతదేశ ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడటమే కాకుండా తీవ్రమైన సామాజిక, నిర్మాణాత్మక సంస్కరణలను కూడా తీసుకువచ్చాయి. విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం వంటి గొప్ప పథకాలను ఆయన కాలంలోనే ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండారు లాలు, ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, కాంగ్రెస్ సీనియర్ నేత కరుణాల శ్రీనివాసరావు, గొల్లపల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ మల్లేశం, రాజు, మల్లారెడ్డి, సంపత్ రెడ్డి, ఇమ్రాన్, నరసింహులు, రమేష్ , శ్రీనివాస్, రామస్వామి, వినోద్, తిమ్మకపల్లి మాజీ సర్పంచ్ కనకయ్య, యాదగిరి, సాయిలు వీరితోపాటు తదితరులు పాల్గొన్నారు

## దక్షిణ కాశి కైలాసశ్వర పుణ్యక్షేత్రం గా

# ప్రసిద్ధి చెందబోతున్న ఆలయం



**- చాముండేశ్వరి గురు దత్త పీఠం శ్రీ బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ్ శరన్ శర్మ గురూజీ ఆధ్వర్యంలో**

**- మొదటి అంతస్తు స్లాబ్ ప్రారంభోత్సవానికి కొబ్బరికాయ కొట్టిన ఆలయ చైర్మన్ కొడకండ్ల సరళమ్మ**

**సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్**


దక్షిణ కాశి కైలాసేశ్వర ఆలయం మహా పుణ్యక్షేత్రం గా ప్రసిద్ధి చెందుతుందని ఆలయ చైర్మన్ కొడకండ్ల సరళమ్మ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట గాజులపల్లి గ్రామాల మధ్యలో పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందబోతున్న శ్రీ దక్షిణ కాశీ కైలాసేశ్వర ఆలయం మొదటి అంతస్తు స్లాబు పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాముండేశ్వరి గురు దత్త పీఠం శ్రీ బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామ్ శరన్ శర్మ గురూజీ ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాల నుండి పరులను ప్రారంభిస్తూ నేడు మహా పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందబోతున్న మహాదేవుని స్లాబ్ పనులు ప్రారంభమయ్యాయని తెలియజేశారు గత 400 సంవత్సరాల పురాతన గల చరిత్ర లో ఉన్నటువంటి దేవాలయం ఇప్పుడు దక్షిణ కాశి కైలాసశ్వర ఆలయముగా

నిర్మాణం జరుగుతున్న మహా పుణ్యక్షేత్రంగా కైలాస పురంలో మహాదేవుని ఆలయం నిర్మాణం జరుగుతుందని అన్నారు

ఈరోజు పుణ్యక్షేత్రమైన దక్షిణాకాశి కైలాశేశ్వర ఆలయ *గర్భగుడి పైన 80000 చదరపు పిట్ల స్లాబ్ పనులు శ్రీ చాముండేశ్వరి గురు దత్త పీఠం *శ్రీ కొడకండ్ల శ్రీరామ చరణ్ శర్మ గురూజీ *ఆధ్వర్యంలో మహాదేవుడి పనులు చక చక నడవడంతో భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు ప్రతి సోమవారం మహాదేవుడు కి గణపతి పూజతో పాటు అభిషేకం రుద్ర హోమం జరుగుతుందని తెలియజేశారు దక్షిణ కాశీ కైలాసశ్వర ఆలయ చైర్మన్ *శ్రీ కొడకండ్ల సరళమ్మ పనులను పరిశీలిస్తూ మహాదేవుడి ఆలయం తొందరలోనే పనులను పూర్తి చేస్తున్నామన్నారు

## దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో

# ముగ్గురికి అరుదైన ఆపరేషన్లు





**- ఆసుపత్రి సూపరిండెంట్ డా.హేమరాజ్ సింగ్**

**సిద్దిపేట్ టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి**

దుబ్బాక వంద పడకల ఆస్పత్రిలో మూడు అరుదైన ఆపరేషన్లను ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ ఆధ్వర్యంలో జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమరాజ్ సింగ్ మాట్లాడుతూ.... రాజన్న సిరిసిల్ల జిల్లా లింగన్నపేట గ్రామానికి చెందిన గడ్డమిది బాలవ్వ గత రెండు సంవత్సరాల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ అనేక ఆసుపత్రులు తిరిగిన ఫలితం లేకపోవడంతో దుబ్బాక 100 పడకల ఆసుపత్రి డాక్టర్లను సంప్రదించగా గడ్డమీది బాలవ్వకు వైద్య పరీక్షలు నిర్వహించి కడుపులో నుంచి 9కిలోల ఓవరియన్ మాస్ గడ్డను తొలగించారు.అలాగే దుబ్బాక మండలం పెద్ద గుండెవెల్లి గ్రామానికి చెందిన వెంకటవ్వ గత సంవత్సరం నుంచి కడుపునొప్పితో బాధపడుతూ దుబ్బాక ప్రాంతీయ ఆసుపత్రిని సంప్రదించగా వైద్య పరీక్షలు నిర్వహించి 4,5 కిలోల ఓవరియన్ సిస్ట్ గడ్డను తొలగించడం జరిగిందన్నారు. గంభీర్పూర్ గ్రామానికి చెందిన మౌనిక ఆరు నెలల నుంచి కడుపునొప్పితో బాధపడుతూ దుబ్బాక ప్రభుత్వాసుపత్రిని సంప్రదించగా వైద్యులు వైద్య పరీక్షలు చేసి సర్వయికల్ ఫైబ్రాయిడ్ గడ్డను తొలగించారు. ముగ్గురి రోగులకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఆపరేషన్లు చేయడం జరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం పేషంట్స్ ఆరోగ్యంగా ఉన్నారని అన్నారు. ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతూ ప్రవేట్ ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా నేరుగా దుబ్బాక 100 పడకల ఆసుపత్రి వైద్యులను సంప్రదించాలని కోరారు.

# యువత స్వయం ఉపాధి వైపు రాణించాలి

**- జగదేవపూర్ లో ప్రణవి మెస్ ప్రారంభం**

**- ముఖ్య అతిథిగా మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు. రాగుల రాజు**

**సిద్దిపేట టైమ్స్,జగదేవపూర్**



యువత స్వయం ఉపాదే ద్యేయంగా ఎంచుకొని ముందుకు సాగాలని ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూ కాలాన్ని వృథా చేసుకొంకుండా ఎంచుకున్న గంమ్యాన్ని చేరాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాగుల రాజు అన్నారు. శుక్రవారం రోజున జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద శ్రీ భరత్ గ్యాస్ ఏజెన్సీ పక్కన బిజీ వెంకటాపూర్ గ్రామానికీ చెందిన రఘుపాల్ ఏర్పాటు చేసిన ప్రణవి హోటల్ మెస్ ను మండల మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బేన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మట్లాడుతూ యువత ఎంచుకున్న గంమ్యాన్ని చేరాలంటే ఉద్యోగం వొక్కటే మార్గం కాదని సొంత వ్యాపారాన్ని చేపట్టి ఆర్థికంగా అభివృద్ధి చెంది తమకంటూ ఓ.. ప్రత్యేకతను సొంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు.అంతేకాకుండా యువత చెడు అలవాట్లకు బానిసలు కాకూడదని యువకులు తల్లి దండ్రుల కలలు కన్న కలలు నెరవేర్చినపుడే వారి ఆశయాలు నెరవేరతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ముదిరాజ్ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మృతి పట్ల తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**



మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ధ్రిగ్భాంతి వ్యక్తం చేశారు. 15 వ లోక్ సభ లో ఆయన ప్రధాని గా నేను లోక్ సభ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆయన తో కలిసి అనేక సమావేశాల్లో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడు భారత ఆర్థిక వ్యవస్థలు నిలదొక్కుకోవడానికి ఆయన ఎన్నో సంస్కరణలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 2004 - 14 మధ్య దేశ ప్రధాని గా ఆయన ఎన్నో సేవలు చేశారని ఉపాధి హామీ , సమాచార హక్కు చట్టం తదితర చట్టాలు తెచ్చి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. 10 సంవత్సరాలు ప్రధాని గా చేసిన అత్యంత నిరడంబరుడుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ పాత్ర మరవలేనిది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మరణం పట్ల తీవ్ర ద్రిగ్భాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మాజీ ప్రధాని మృతి తీరని లోటు: కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**సిద్దిపేట టైమ్స్ కామారెడ్డి**



**కామారెడ్డి: దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి తీరని లోటని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ మరణం తీవ్ర దిగ్భాంతికి గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యాహక్కు చట్టం తీసుకొచ్చారని, అనేక పదవులను మన్మోహన్ సమర్థంగా నిర్వహించారన్నారు.**

## గ్రామీణ జానపద కళాకారులను

# ప్రభుత్వం కాపాడుకోవాలి





- ఉత్తమ కళాకారులు, ఉద్యమ కారులకు సన్మానం.
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**

పని నుంచే పాట పుట్టిందనేది ఎంత నిజమో కళాకారులు లేనిదే ఏ ఉద్యమం లేదనేది అంతే నిజమని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని రాజా రాజేశ్వరి పంక్షన్ హాల్ లో ఉత్తర తెలంగాణ మూమెంట్ వ్యవస్థాపక అద్యక్షులు మేకల చంద్రశేఖర్ యాదవ్ అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి చాడ వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ఉత్తర తెలంగాణ మహోజ్వల రైతాంగ సాయుధ పోరాటం, మహమ్మాదాపూర్ గుట్టలలో అనభేరి, సింగిరెడ్డిఅమరుల దళం అమరత్వం, ఆసియా ఖండంలో రెండో అమరవీరుల స్థూపం ఉన్నా హుస్నాబాద్ లో ఉత్తర తెలంగాణ జిల్లాల లోని ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన, గిరిజన సాంప్రదాయ నృత్య, బుర్రకథ, ఒగ్గుకథ, పౌరాణిక కళాకారులు, గ్రామీణ జానపద గాయని గాయకులు, సినీయర్ ఉత్తమ కళాకారులను తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన ఉద్యమ కారులు 300 వందల మందికి శాలువా కప్పి మెమెంటోతో చాడ వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. ఉత్తర తెలంగాణలో సహజ సంపదలకు ఆలవాలమై, తన సంపదకు తానే పరాయిదయి, తన కష్టం, తన సంపదలు పరుల హక్కు భుక్తమై పోతుంటే ఆక్రోశిస్తున్న, ఆందోళన పడుతున్న, నిత్యం పోరాడుతున్న ఉద్యమశీలి ఉత్తర తెలంగాణ అన్నారు. ఉత్తర తెలంగాణలో ప్రజా పోరాట వీరులకు, కళాకారులకు కొదవలేదని, వీళ్లందరిని ఎదలో దాచుకున్నది ఉత్తర తెలంగాణ అన్నారు. ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూవ్ మెంట్ గుర్తించి ప్రతి ఏడాది అవార్డుల ప్రధానోత్సవం ను నిర్వహించడం గొప్ప సంకల్పమన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవిందర్ సింగ్, ప్రొఫసర్ ఎకు తిరుపతి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేశ్, జెఏసి నాయకులు కవ్వ లక్ష్మా రెడ్డి, మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ గారు, గంపల శ్రీనివాస్, అయిలులేని సంజీవరెడ్డి పాల్గొనగా ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి వచ్చిన కళాకారులు పాడిన పాటలు ప్రేక్షకులను కళాకారులు ఉర్రూతలూగించారు.

## భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం:ఎమ్మెల్యే మదన్ మోహన్.



**సిద్దిపేట టైమ్స్ కామారెడ్డి**

గాంధారీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ప్రధాని శ్రీ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు & కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతు 2 నిమిషాల పాటు మౌనం పాటించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్
ఈ సందర్భంగా మదన్ మోహన్ గారు మాట్లాడుతూ దేశాన్ని ఆర్థికంగా కొత్త పుంతలు తొక్కించిన నేత... శ్రీ మన్మోహన్ సింగ్ గారు అని అన్నారు. భారత దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆద్యులలో ఒకరు శ్రీ మన్మోహన్ సింగ్ గారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా, యూజీసీ ఛైర్మన్ గా విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. శ్రీ మన్మోహన్ సింగ్ గారు హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కింది. ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవి అని తెలిపారు. సంకీర్ణ ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్ధ నాయకుడు మన్మోహన్ సింగ్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి... మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడాయన విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి రాగా... అవి నేటికీ ఉపయోగపడుతున్న విషయం తెలిసిందే. నేడు భౌతికంగా మన్మోహన్ సింగ్ మనకి దూరమైన... ఆయన ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ కార్యకర్తలందరం పునరంకితమవుతాం అని తెలిపారు.

## ధర్మం కోసం ప్రాణ త్యాగం చేసిన బాలల ధైర్య సాహసాల స్మరణనే వీర్ బాల్ దివాస్

- బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్
- ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా కార్యాలయం లో పాల్గొన్నారు

**సిద్దిపేట టైమ్స్ కామారెడ్డి**



* ప్రధాని నరేంద్ర మోదీ సూచన మేరకు సాహిబ్జాదాలు బాబా అజిత్ సింగ్, బాబా జుఝుర్ సింగ్, బాబా జొరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ త్యాగాలను స్మరించుకుంటూ వీర్ బాల్ దివస్ కార్యక్రమం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించడం జరుగింది.
ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ జైన్ మాట్లాడుతూ సిక్కుల పదవ గురువు గోవింద్ సింగ్కు అజిత్ సింగ్, జుజార్ సింగ్, జోరావర్ సింగ్, ఫతే సింగ్ అనే నలుగురు కుమారులున్నారని, 1705లో పంజాబ్ మొఘలుల పాలనలో ఉందనీ ఆ సమయంలో గురుగోవింద్ సింగ్ను పట్టుకునేందుకు మొఘలులు తమ శాయశక్తులా ప్రయత్నించారనీ, గురు గోవింద్ వారికి చిక్కలేదనీ, అతని భార్య మాతా గుజ్రితో పాటు వారి కుమారులు బాబా జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ ఒక రహస్య ప్రదేశం లో దాక్కున్నారు. అయితే వారింటిలోని వంటవాడు గంగు వారి గురించి సిర్హింద్ నవాబ్ వజీర్ ఖాన్కు తెలియజేశాడనీ, అప్పటికే గురుగోవింద్ సింగ్ కుమారులు బాబా అజిత్ సింగ్, బాబా జుజార్ సింగ్ మొఘలులతో జరిగిన యుద్ధంలో వీరమరణం పొందారనీ అన్నారు.
నవాబ్ వజీర్ ఖాన్ గురుగోవింద్ సింగ్ భార్య గుజ్రిని, కుమారులు సాహిబ్జాదా జోరావర్ సింగ్, సాహిబ్జాదా ఫతే సింగ్లను హింసించాడు. మతం మారాలంటూ వారిపై ఒత్తిడి తీసుకువచ్చాడనీ, కానీ వాళ్ళు ధర్మం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధం కానీ మతం మారం అని అన్నారని తరువాత వజీర్ ఖాన్ సాహిబ్జాదాస్ చిన్నారులిద్దరినీ గోడలో పూడ్చిపెట్టాడు. ఈ విషయం తెలుసుకున్న వారి తల్లి ప్రాణత్యాగం చేసుకున్నారు. ఆ చిన్నారుల బలిదానాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం 2022లో ప్రతీయేటా డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్ గా జరుపుకుంటున్నట్లు ప్రకటించిందనీ, వీర్ బాల్ దివస్ భారతదేశ చరిత్రలోని ఒక అపూర్వ అధ్యాయాన్ని గుర్తు చేస్తుందని, రాబోయే తరాలకు సత్యధర్మాలకున్న ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మా రెడ్డి, వీర్ బాల్ ధివాస్ కార్యక్రమం కన్వీనర్ సంతోష్ రెడ్డి, కొ కన్వీనర్ లు నరేందర్, విఠల్, BJYM జిల్లా అధ్యక్షులు వేణు, నాయకులు రజినీ కాంత్, లక్షపతి, గంగాధర్ రావు, గోపాల్ రావు, రాజేష్, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు

## మంజూరు చేసిన రోడ్డు పనులు ప్రారంభించండి_ _ _

**సిద్దిపేట టైమ్స్**

**హుస్నాబాద్:**



సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పంతులు తండా గ్రామ పంచాయతి పరిధి లోని దుబ్బతండా నుంచి చెరువుకోమ్ము తండా వరకు మంజూరు చేసిన BT రోడ్డు పనులు త్వరగా ప్రారంభించాలని బండి సంజయ్ వీరాభిమాని బిజెపి నాయకుడు రైనా నాయక్ కోరారు. వానలకు మట్టి రోడ్డు ధ్వంసం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దుబ్బతండా నుంచి చెరువుకోమ్ము తండా వరకు రూపాయలు కోటి 20 లక్షల అంచనాతో రోడ్డు నిర్మాణ పనులకు అక్టోబర్ నెలలో నిధులు మంజూరు చేయగా ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టలేదని రైనా నాయక్ వాపోయారు. దుబ్బతండా నుండి చెరువు కోమ్ముతండా వరకు 1.3 కిలో మీటర్లు మంజూరైనా రహదారిని నిర్మాణం ప్రారంభించేందుకు అధికారులు చొరవ చూపాలని కోరారు.

## వెయ్యి గొంతులు, లక్ష డప్పులు సభను

# విజయవంతం చేయాలి

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట**




హైదారాబాద్ లో జరిగే లక్ష వెయ్యి గొంతులు, లక్ష డప్పులు సభను విజయ వంతం చేయాలని జిల్లా కార్యదర్శి బింగి పవన్ కళ్యాణ్ కోరారు. శుక్రవారం నారాయణరావుపేట మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ నాయకత్వానికి సిద్దిపేట డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్ భవనం లో అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలనుండి జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితం ఎస్సీ వర్గీకరణ గురించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం తొందరగా అమలు పర్చాలని వెయ్యి గొంతులు , లక్ష డప్పులు హైదరాబాద్ లో జరిగే సభ జరుగుతుందన్నారు. అందుకు మండలంలో అన్ని గ్రామాలను పర్యటించి వర్గీకరణ గురించి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి హైదరాబాద్ సభను విజయవంతం చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్, అనుబంధాల సంఘాల నాయకత్వం బాధ్యతయుతంగా పనిచేయాలని సూచించారు. సమావేశం నిర్వహణ కమిటీ నాయకులు దండు శంకర్, రోమాల శంకర్, కొంపెల్లి ప్రభుదాస్, పెద్ది బిక్షపతి, బెజగం సతయ్య, కొంపెల్లి పద్మ, దండు శంకర్ లు , నూతన కమిటీ మండల అధ్యక్షులు కోదూరు నాగరాజు, అధికార ప్రతినిధి నల్ల దిలీప్,ఉపాధ్యక్షులు ఎర్ర హరీష్,కోశాధికారి పుర్ర సురేష్, బెజగం రామస్వామి,ప్రచార కార్యదర్శి దాకని కనకరాజు.శంకర్ బాబు, రాజానర్సు కమిటీ సభ్యులందరిని ఎమ్మేసి కమిటీ సన్మించారు.

## భారత్ గొప్ప వ్యక్తిని కోల్పోయింది

**సిద్దిపేట టైమ్స్ నంగునూరు:-**



సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వివిధ గ్రామంలో మాజీ ప్రధాని ఆర్థిక సంస్కృత దేశ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందడంతో చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చేపట్టిన గొప్ప వ్యక్తి దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు ఆర్థికంగా స్వచ్ఛందకు చాణిక్యుడు రెండుసార్లు దేశ ప్రధాని మచ్చలేని రాజనీతజ్ఞుడు దేశం గొప్ప నాయకుడిని కోల్పోయిందని భావోద్వేగంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు శంకర్ సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ఏటి ఆంజనేయులు కృష్ణ రాకేష్ శ్రీకాంత్ ప్రశాంత్ నంగునూరు మండలం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# బిక్షాటన చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు



- మౌనం పాటిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

**సిద్దిపేట టైమ్స్ కామారెడ్డి**

కామారెడ్డి జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా 18వ రోజు ఉద్యోగులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శ్రద్ధాంజలి నటించి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది అనంతరం మున్సిపల్ ఆఫీస్ నుంచి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి బిక్షాటన చేయడం జరిగింది తమకు కనీస వేతనాలు లేవంటూ 18 సంవత్సరాల నుంచి పనిచేసిన ప్రభుత్వం తమ సేవలను గుర్తించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వటం లేదని బిక్షాటన చేస్తూ తమ ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్లో, భవిత సెంటర్ విద్యార్థులకు విద్యా బోధనకు తాము దూరమై సమస్యల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం అన్ని తెలిసినా తెలవనట్టు నటించడం విడ్డూరమన్నారు.
ఇది నిజంగా ప్రజాపాలనైతే మహిళా ఉద్యోగులు రోడ్లను ఎక్కి భిక్షాటన ద్వారా నిరసన తెలిపిన ప్రభుత్వం యొక్క మొండ వైఖరి మానవులు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమను రెగ్యులర్ చేస్తామన్న ముఖ్యమంత్రి హామీ ఏమైందని అడిగారు. 30 తేదీ నాడు జరిగే క్యాబినెట్ సమావేశంలో తమ అంశాన్ని చర్చించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పైన పూర్తి విశ్వాసం ఉందని అన్నారు.
ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థుల తల్లి దండ్రులు తమకు మద్దతు నిలిచాయని ప్రభుత్వం స్పందించకుంటే తమ సమ్మెను ఉధృతం చేసి మొత్తం విద్య వ్యవస్థను స్తంభింప చేస్తామని చెప్పారు.
కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్ మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు ,రాములు, సంతోష్ రెడ్డి,వనజ, శైలజ వీణ, లావణ్య,శ్రీవాణి, కాళిదాస్,కళ్యాణ్, సాయిలు,శ్రీను,రాజు, లింగం, రమేష్, సంధ్య,మాధవి మరియు 400 మంది పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కార్మికుల టోకెన్ సమ్మె

**సిద్దిపేట టైమ్స్ నంగునూరు:-**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ప్రజా పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు టోకెన్ సమ్మె చేపట్టారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు సరిపడా వేతనాలు ఇవ్వడం లేదని తమకు ఉద్యోగ భద్రత కూడా లేదని మల్టీపర్పస్ పేరట కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల ఉపాధ్యక్షులు రవీందర్ , కనకయ్య, బాలయ్య, లక్ష్మి, కనకవ్వ, పరశురాములు, యాదవ గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు



## అంకితభావంతో విధులు నిర్వహించాలి

- ప్రతి దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడాలి
- కోహెడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన అనంతరం హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్

**సిద్దిపేట టైమ్స్ హుస్నాబాద్:**



వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం రోజు కోహెడ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి వి. సతీష్, మాట్లాడుతూ అంకితభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు, నమోదవుతున్న కేసుల గురించి మరియు కేసుల పనితీరును పరిశీలించారు. దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్/ బ్లూ కోల్ట్స్ సిబ్బంది తరచుగా కేడీలు డీసీలు సస్పెక్ట్ లను పై నిఘా ఉంచాలన్నారు, ప్రతిరోజు ఉదయం సాయంత్రం విసబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్ఫోర్స్మెంట్ విధులు నిర్వహించాలని, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరచుకొని నిఘా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డ్స్ ను ఫైల్స్ ను పరిశీలించారు. సాధ్యమైనంత త్వరగా కేసులు డిస్పోజల్ చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని ఓపికగా వారి బాధలు విని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. వివిధ కారణాలతో సీజ్ చేసిన వాహనాలను చట్ట ప్రకారం సంబంధిత బాధితులకు అప్పగించాలని తెలిపారు. కేటాయించిన విపిఓలు వారంలో మూడు నాలుగు సార్లు వార్డులను గ్రామాలను తప్పకుండా సందర్శించి ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సిద్దిపేట పట్టణం కాబట్టి ప్రతి ఒక్కరూ యూనిఫాంలో విధులు నిర్వహించాలని తెలిపారు. రైతు బజార్ ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే రెస్పాండ్ అయి సాధ్యమైనంత త్వరగా సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కేడీలు/ డిసీలు/ సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్, కోహెడ ఎస్ఐ అభిలాష్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆ మూడింటిని ఏపీనే ఆపింది

## చంద్రబాబుపై మాజీ మంత్రి కీలక ఆరోపణలు

ఏపీ సీఎం చంద్రబాబుపై తెలంగాణ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కీలక ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన శ్రీనివాస్ గౌడ్.. కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తే అని.. పాలమూరు పేరు చెప్పుకుని కేంద్రం నుంచి డబ్బులు తెచ్చుకుని జిల్లాను ఎండబెట్టారని ఆరోపించారు. పాలమూరు జిల్లా నుంచి 14 లక్షల మంది వలసలు వెళ్లినట్టు చెప్పుకొచ్చారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నీళ్లు వచ్చే పరిస్థితి లేదని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. ఓవైపు.. పాలమూరు రంగారెడ్డి ద్వారా 12 లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్తున్నారని.. కానీ ఈ ప్రాజెక్టుకు కేంద్రం అనుమతులు ఇవ్వడం లేదని చెపపుకొచ్చారు.

బీఆర్ఎస్ హయాంలోనే పాలమూరురంగారెడ్డి ట్రయల్ రన్ పూర్తయిందని శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో పంపిన డీపీఆర్‌కు పర్యావరణ శాఖ అనుమతులు ఇచ్చిందన్నారు. నాగార్జున సాగర్ ఎగువన ఉన్న 45 టీఎంసీలు తెలంగాణ వాడుకోవాలని తీర్పు ఉందని తెలిపారు. 90 టీఎంసీల నికర జలాలు తెలంగాణకు ఉన్నాయన్నారు. కానీ పాలమూరు రంగారెడ్డిపై ప్రాజెక్టుపై కృష్ణా ట్రిబ్యునల్‌కు ఏపీ ప్రభుత్వం ఫిర్యాదు చేసిందన్నారు.. కృష్ణా ట్రిబ్యునల్‌లో ఏపీ ప్రభుత్వం తప్పుడు ఫిర్యాదులు చేసిందని మండిపడ్డారు. కుట్రపూరితంగానే తెలంగాణకు రావాల్సిన మూడు అనుమతులను ఏపీ ప్రభుత్వం ఆపిందని ఆరోపించారు. పాలమూరురంగారెడ్డి పూర్తి అయితే జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో కూడా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరు జిల్లాను దత్తత తీసుకున్నారు కానీ ఏం చేయలేదని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు సమన్వయంతో ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని ప్రధాని మోదీ తెలిపినట్టుగా గుర్తు చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుపై పెత్తనం చెలాయించాలని ఏపీ ప్రభుత్వం చూస్తోందంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. ఏపీ ప్రభుత్వంతో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని హితవు పలికారు. పాలమూరురంగారెడ్డిపై అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకువెళ్లాలని శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

### పీహెచ్‌డీ విద్యార్థిని బలవన్మరణం..

# ముగ్గురు నిందితుల అరెస్టు



కానిస్టేబుల్ వేధింపులు భరించలేక పరిశోధక విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది. ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి తీసుకున్న డబ్బు తిరిగివ్వాలని దీప్తిని వేధించడంతో మనస్తాపానికి గురై ఉరేసుకుని బలవన్మరణాని పాల్పడింది. ఈ కేసులో సంగీతరావు, అనిత, ఆమె తండ్రి సోమయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనిత భర్త అనిల్, సైదులు పరారీలో ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

నాచారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వివరాలివీ. నాచారంలోని బాపూజీనగర్ సరస్వతీకాలనీకి చెందిన పులివర్తి దీప్తి(28) హబ్సిగూడలోని ఐఐసీటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ)లో ప్రాజెక్టు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. దీప్తి తండ్రి సంగీతరావు ఐఐసీటీలో పనిచేసి పదవీ విరమణ పొందారు. సంగీతరావుకు డీజీపీ కార్యాలయంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బెల్లా అనిల్‌తో పరిచయముంది.

సంగీతరావు.. అనిల్ భార్య అనితకు ఐఐసీటీలో ఉద్యోగం ఇప్పిస్తానని రెండేళ్ల క్రితం రూ.15 లక్షలు తీసుకున్నాడు. ఈ ఏడాది సెప్టెంబరు వరకూ ఉద్యోగం ఇప్పించలేదు. దీంతో అనిల్ తన డబ్బు తిరిగివ్వాలని దీప్తిని అడిగేవాడు. డబ్బు తన తండ్రి తీసుకున్నాడని, ఆయన తమతో చాలా ఏళ్ల నుంచి కలిసి ఉండడం లేదని సమాధానం చెప్పింది. అనిల్ పట్టించుకోకుండా తన భార్యతో నాచారం ఠాణాలో ఫిర్యాదు చేయించాడు. దీప్తి, సంగీతరావు మీద ఛీటింగ్ కేసు నమోదైంది. అనిల్, అనిత న్యాయస్థానంలో సివిల్ దావా కూడా వేశారు. మనస్తాపానికి గురైన దీప్తి బుధవారం రాత్రి 10 గంటల సమయంలో చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి వచ్చి చూసేసరికి అప్పటికే మరణించింది. ఫోన్ తనిఖీ చేస్తే.. సెల్ఫీ వీడియో ఉంది. నాచారం పోలీసులు అనిత, అనిల్, సోమయ్య, సైదులు మీద కేసు నమోదు చేశారు.

**వీడియోలో ఏముందంటే..!**

''నా మరణానికి అనిల్, ఆయన భార్య అనిత, ఆమె తండ్రి సోమయ్య కారణం. నాన్న డబ్బు తీసుకుంటే నామీద నకిలీకేసు నమోదు చేయించి జీవితాన్ని నాశనం చేశారు. ఈ కేసుల మీద పోరాడే స్తోమత లేదు. నా మరణంతోనైనా కుటుంబానికి న్యాయం జరుగుతుంది. నా చావుకు కారణమైన వాళ్లకు శిక్షపడాలి. నా మృతదేహాన్ని వైద్య పరిశోధనకు ఇచ్చేయండి'' అని కన్నీరు పెట్టుకుంటూ సెల్ఫీ వీడియో చిత్రీకరించింది. దీప్తి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అకారణంగా పోలీసులు కొట్టారు.. నిమ్స్ అత్యవసర విభాగం వద్ద సిబ్బంది ఆందోళన

హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ అత్యవసర విభాగం వద్ద సిబ్బంది ఆందోళనకు దిగారు. నిమ్స్ వర్కర్‌ను పంజాగుట్ట పోలీసులు కొట్టడాన్ని నిరసిస్తూ..

సిబ్బంది ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే.. గురువారం ఓ రోగి .. ఎంఆర్ఐ స్కానింగ్ కోసం నిమ్స్‌కు వచ్చారు. ఈ క్రమంలో స్కానింగ్ పూర్తయిన తర్వాత చూడగా... రోగి బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో అతను.. విధుల్లో ఉన్న వర్కర్‌పై అనుమానం వ్యక్తం చేస్తూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణలో భాగంగా నిమ్స్ వర్కర్‌ను పంజాగుట్ట పోలీసులు కొట్టారని ఇతర సిబ్బంది ఆరోపించారు. చివరకు ఆ బంగారు గొలుసు రోగి వద్దే లభించింది. దీంతో పూర్తిగా నిర్ధరణకు రాకుండానే దొంగతనం పేరుతో వర్కర్‌ను పోలీసులు కొట్టారని అత్యవసర విభాగం వద్ద సిబ్బంది నిరసనకు దిగారు.

### డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు

# నడుం బిగించిన పోలీసులు

**- డాగ్ స్క్వాడ్ తో కిరాణా షాపులు ఆకస్మిక తనిఖీలు**

సిద్దిపేట టైమ్స్ అక్బరుపేట/భూంపల్లి

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు పోలీసులు నడుం బిగించారు.కిరాణా షాపులు పాన్ షాపులను క్షుణ్ణంగా డాగ్ స్క్వాడ్ తో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. శుక్రవారం
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో పోలీసులు గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. పచ్చని పల్లెలో గంజాయి విస్తరిస్తున్న నేపథ్యంలో కిరాణా షాప్ లతోపాటు పాన్ షాపుల్లో డాగ్ స్క్వాడ్ ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దని పోలీసులు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, గ్రామాల్లో కొంతమంది యువత నేటికీ మత్తుకు బానిస జీవితాలను చిత్తు చేసుకోవడం జరుగుతుందని పోలీసులు తెలిపారు. ఇదే నేపథ్యంలో సిద్దిపేట సిపి అనురాధ ఆదేశాల మేరకు గంజాయి విక్రయాలను అడ్డుకునేందుకు డాగ్ స్క్వాడ్స్ లను రంగంలోకి దింపారు. ఎక్కడైనా ఎవరైనా గంజాయి డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.ఈ సందర్భంగా అక్బరుపేట భూంపల్లి ఎస్సై హరీష్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లాలో క్రైం రేటు పెరిగింది


- **సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో 6,233 కేసులు నమోదు**
- **48 శాతం నేరస్తులకు శిక్షలు విధింపు**
- **గంజాయి రహిత జిల్లాగా మారుస్తాం**
- **సీపీ డా. అనురాధ**
- **సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 2024 వార్షిక నివేదిక విడుదల**

సిద్దిపేట టైమ్స్



గతేదాది తో పోలిస్తే సిద్దిపేట జిల్లాలో క్రైం రేటు 5 శాతం పెరిగిందని సీపీ డా. అనురాధ తెలిపారు. శుక్రవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 2024 వార్షిక నివేదిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024 సంవత్సరంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 6233 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఈ సంవత్సరం 25 మర్డర్ కేసులు, 709 దొంగతనం కేసులు, 91 పోక్సో కేసులు, రేప్ కేసులు 75 నమోదైనయన్నారు. ఈ సంవత్సరం 9 చైన్ స్నాచింగ్ కేసులు, 655 రోడ్డు ప్రమాదాలు, 12,681 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 40 గంజాయి కేసులు నమోదయ్యాయని సీపీ తెలిపారు. ఈ సంవత్సరం స్పీడ్ లేజర్ గన్ ద్వారా ఈ సంవత్సరం 43,594 కేసులు నమోదు చేశామన్నారు. నమోదైన కేసులలో నేరస్థులకు 48శాతం శిక్షలు విధించామన్నారు. నకిలీ, కల్తీ విత్తనాలపై 3 కేసులు నమోదైనాయని చెప్పారు. ప్రజలకు సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్ ) ద్వారా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్స్ 19 నిర్వహించడం జరిగిందన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా ఈ సంవత్సరంలో 21,249 కేసులు పరిష్కరించామన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో 499 గ్రామ పంచాయతీలలో, 5 మున్సిపాలిటీలలో నేను సైతం, కమ్యూనిటీ ద్వారా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తుల, సహాయ సహకారాలతో 7,245 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. సైబర్ నేరాలు, ఈవిటీజింగ్, సమాజ రుగ్మతల గురించి, ప్రభుత్వ కళాశాలలో, స్కూళ్లలో బస్టాండ్లలో తదితర ప్రాంతాలలో 337 అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వారిపై 25 కేసులు నమోదైనయన్నారు. గంజాయి, డ్రగ్స్, కొకేన్ లాంటి మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి ఇతర మత్తుపదార్థాల రహిత జిల్లాగా మారుస్తామన్నారు. మహిళలు, బాలికలకు సంబంధించిన కుటుంబ సమస్యలను, కేసులను ఒకే దగ్గర పరిష్కారమయ్యే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

# ఆవు కాదు మా బిడ్డే...



- **గోమాతకు పుట్టినరోజు వేడుకలు**
- **మూగజీవాలపై మమకారం పెంచుకున్న ఓ రైతు**

సిద్దిపేట టైమ్స్, జగదేవపూర్

ఓ రైతు మూగజీవాలపై తన ప్రేమను చాటుకున్నాడు. తన ఇంట్లో పుట్టిన ఆవును తన సొంత కూతురిగా భావించి చూసుకుంటూ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయనకు ఓ కూతురు, కొడుకు ఉండగా రెండో కూతురుగా గోమాతను భావించి సీత అని నామకరణం చేసి కూతురు పుట్టిన రోజు వేడుకలను జరిపినట్లుగా గోమాతకు కూడా పుట్టినరోజును జరిపించారు. కొంతమంది వారి ఇళ్లలో పెంచుకునే మూగజీవాలకు జన్మదిన వేడుకలు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకుంటారు. అదే క్రమంలో జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రాగుల సత్యనారాయణ అనే రైతు అల్లారు ముద్దుగా పెంచుకున్న గోమాతకు మొదటి పుట్టినరోజు వేడుకలను ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాగుల రాజు ఆధ్యర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించి వాటిపై ఉన్న తన అభిమానాన్ని చాటుకున్నారు. ఆయనకు కొడుకు, ఒకే కూతురు కాగా రెండవ కూతురుగా భావించి గోమాతను సీతగా తన రెండవ కూతురుగా అల్లారుముద్దుగా చూసుకున్నారు. మొదటి పుట్టిన రోజు సందర్భంగా ఆయన చుట్టుపక్కల వారిని పిలిచి గోమాత సీతను అందంగా ముస్తాబు చేసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించి గోమాతపై తనకున్న మమకారాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా రైతు రాగుల సత్యనారాయణ మాట్లాడుతూ గోమాత సీతను తన బిడ్డతో సమానంగా పెంచుకున్నామని ప్రతీ సంవత్సరం ఇలాగే పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. ఇలా చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

# అక్కడ బన్నీ A11 అయినప్పుడు.. ఇక్కడ రేవంత్ కూడా A11 కావాలిగా

## తీవ్రంగా ఖండిస్తున్న బీఆర్ఎస్ పార్టీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇంట్రెస్టింగ్ ట్వీట్

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట బ్యూరో

తెలంగాణలోనే కాదు దేశమంతా సంచలనంగా మారిన అంశం.. జాతీయ అవార్డు గ్రహీత, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్. డిసెంబర్ 04న పుష్ప2 ప్రీమియర్ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ మరణించగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ కోమాలోకి వెళ్లిపోవటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. అయితే.. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు.. అల్లు అర్జున్‌పై పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. ఆయనను ఏ11గా పేర్కొంటూ అరెస్ట్ చేయటమే కాకుండా చంచల్ గూడా జైలుకు కూడా తరలించారు. అయితే.. హైకోర్టు బెయిల్ ఇవ్వటంతో.. అల్లు అర్జున్ ఒక రాత్రి జైలు జీవితం తర్వాత బయటికి వచ్చారు. కాగా.. దీనిపై దేశవ్యాప్తంగా మిశ్రమ స్పందన వస్తోంది.

సినిమా వాళ్లలో చాలా వరకు అల్లు అర్జున్ అరెస్టును ఖండించగా.. బీఆర్ఎస్, బీజేపీ నేతలు కూడా తీవ్రంగా ఖండిస్తూ.. రేవంత్ రెడ్డి సర్కారును నిందిస్తున్నారు. ఈ విషయంలో పోలీసుల వైఫల్యం, ప్రభుత్వ అత్యుత్సాహమే కనిపిస్తుందంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే.. ఓ ప్రాణం పోయిందని, మరో ప్రాణం కొట్టుమిట్టాడుతోందని.. ఇలాంటి విషయంలో ప్రభుత్వం కఠినంగా ఉంటుందని.. అందుకు బాధ్యుడైన ఆ సినిమా స్టార్‌ను అరెస్ట్ చేయటంలో తప్పేమీ లేదని ప్రభుత్వం సమర్థించుకుంటుండగా.. రాష్ట్రంలో జరుగుతున్న పలు సంఘటనలను ప్రతిపక్ష నేతలు తెరపైకి తీసుకొస్తున్నారు. ఇదే క్రమంలో.. ఇటీవల జరిగిన ఓ ఘటనను ప్రస్తావించిన బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ ఏ11 అయితే.. ఇందులో కూడా రేవంత్ రెడ్డి ఏ11 కావాలిగా అంటూ లాజిక్ లాగారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా.. సవివరమైన పోస్ట్ పెట్టారు ఆర్ఎస్పీ.



అయితే.. సీఎం రేవంత్ రెడ్డి మెదక్ పర్యటన సందర్భంగా.. ఆ మార్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందిన విషయాన్ని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెరపైకి తీసుకొచ్చారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి మరణాన్ని, మెదక్ ప్రమాద ఘటనలో ఇద్దరు చనిపోవటాన్ని పోల్చుతూ.. ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు ఆర్ఎస్పీ. ఈ రెండు సంఘటనల్లో వేర్వేరు న్యాయాలు ఉండకూడదని.. రేవంత్ రెడ్డి, అల్లు అర్జున్ ఇద్దరూ ప్రముఖులేనని చెప్పటమే కాదు.. ఆ ఘటనలో అల్లు అర్జున్ ఏ11 అయినప్పుడు మెదక్ ఘటనలో రేవంత్ రెడ్డి కూడా ఏ11 కావాలె కదా అంటూ గట్టి లాజికే లాగారు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్. ఈ మేరకు సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పెట్టిన ఈ పోస్టుపై నెటిజన్ల నుంచి కూడా మిశ్రమ స్పందన వస్తోంది. కరెక్ట్ లాజిక్ లాగారు సర్.. అంటూ కొంత మంది నెటిజన్లు స్పందిస్తుంటే.. మరికొందరు మాత్రం అది వేరే సందర్భం, ఇది వేరే సందర్భమంటూ కొందరు, అది స్వయంగా అల్లు అర్జున్ పబ్లిసిటీ స్టంట్ వల్ల, నిర్లక్ష్యం వల్ల జరిగిందని.. ఇలాంటివి రోజూ చాలా జరుగుతాయని.. ఇలా రకరకాల కామెంట్లు చేస్తూ అగ్గిరాజేస్తున్నారు.